# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

మంగళవారం | 15 ఏప్రిల్ 2025 | పేజీలు 8


## డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్‌కు.. ప్రభుత్వ చీఫ్ విప్ ఘన నివాళులు..

అణగారిన కులాలకు సార్వభౌమాధికారం.. దక్కేందుకు రాజ్యాంగం రచించిన అంబేద్కర్



-2లో

## జనగామ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

# ముగ్గురు మృతి

- మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు
- స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ వద్ద ప్రమాదం
- ముందు వెళుతున్న లారీని ఢీకొట్టడంతో కారుకు ప్రమాదం



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రం, జనగామ జిల్లాలో వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఒక పురుషుడు ఉన్నారు. స్టేషన్ ఘనపూర్ మండలం రాఘవపూర్ సమీపంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

వరంగల్ నుంచి హైదరాబాద్ వెళుతున్న ఎరుపు రంగు కియా కారు అతి వేగంగా ముందున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## కేటీఆర్ పగటి కలలు కనొద్దు..

# అరెస్టు కావడం పక్కా

- సన్నబియ్యంపై మాట్లాడే అర్హత మీకు లేదు
- సామాజిక న్యాయానికి ఛాంపియన్ రాహుల్
- ప్రజలకు మేలు జరిగే విధంగా భూభారతి
- కేటీఆర్ అరెస్టు కావడం పక్కా: పీసీసీ చీఫ్



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో అధికారంలోకి రావడంపై మాజీ మంత్రి కేటీఆర్ పగటి కలలు కనడం మానుకోవాలని పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇవాళ గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ఓర్వలేక పోతోందని అన్నారు. సన్నబియ్యం పథకంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్నారు. ప్రజల ఆకాంక్షలు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగుతోందని చెప్పారు. ఉచిత బస్సు నుంచీ సన్న బియ్యం వరకు పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని చెప్పారు. సామాజిక న్యాయానికి చాంపియన్ రాహుల్ గాంధీ అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బీసీలకు 42% రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చినవని చెప్పారు. మంత్రి వర్గ విస్తరణపై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడింది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛకు కొదవలేదని చెప్పారు. కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ పార్టీ సమిష్టి నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కేటీఆర్ అరెస్టు కావాల్సిందేనని, ఆయనను ఎట్టి పరిస్థితిలో వదిలేది లేదని అన్నారు. సమావేశంలో పాల్గొన్నక ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ నాయకులు వినోద్ రెడ్డి, ఏనుగు రవీందర్, కైలాష్ కుమార్, సిద్దేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

-3 లో

## చట్టం తెచ్చిండు కానీ రూల్స్ తేలె..

## దొరకు పొద్దున ఏ ఆలోచన వస్తే అదే రూల్




**హైదరాబాద్ పెన్ పవర్:** దొరల కోసం నాడు కేసీఆర్ ధరణి తెచ్చారని మండిపడ్డారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. భూభారతి చట్టం పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడిన ఆయన.. ధరణితో సామాన్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆనాటి దొరలు తెచ్చిన చట్టం వారి స్వార్థం కోసం తెచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్నం..వేశామన్నారు. ధరణితో కంటిమీద కుణుకులేకుండా చేశారన్నారు. కేసీఆర్ పేరుకు ధరణి చట్టం తెచ్చారు కానీ రూల్స్ లేవన్నారు. దొరకు తెల్లవారుజామున ఏ ఆలోచన వస్తే అదే రూల్ అని సెటైర్ వేశారు పొంగులేటి. వీఆర్వో, వీఆర్ ఏలు చెప్పినట్టు వినలేదని కేసీఆర్ అందరినీ తొలగించారు. భూభారతి చట్టంతో అధికారులు అహర్నిశలు కష్టపడ్డారు. కలెక్టర్ల దగ్గరున్న కొన్ని పవర్స్ ను కింది అధికారులకు ఇచ్చాం. పలు రాష్ట్రాల్లో ఉన్న భూచట్టాలను

-4 లో

# అంబేద్కర్ ముందు చూపు వల్లే తెలంగాణ ఏర్పాటు

**హైదరాబాద్ పెన్ పవర్:** విద్య లేనిదే విముక్తి లేదని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నమ్మారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో సోమవారం అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



# డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్‌కు.. ప్రభుత్వ చీఫ్ విప్ ఘన నివాళులు..

## అణగారిన కులాలకు సార్వభౌమాధికారం.. దక్కేందుకు రాజ్యాంగం రచించిన అంబేద్కర్







**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 14:** దళితులు, గిరిజనులు వెనుకబడిన కులాల వారికి హక్కులు కల్పించి సార్వభౌమాధికారాన్ని దక్కించేందుకు, అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించిన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంటూ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కొనియాడారు.. సోమవారం అల్వాల్‌లోని వెంకటాపురంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల, జ్యోతి ప్రజ్వలన గావించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలను పెట్టుకోవడం కాదని ఆయన ఇచ్చిన రాజ్యాంగంలోని అంశాలను పాటిస్తూ వారి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా, యావత్ భారతదేశం ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటున్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం లోని రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సమానత్వం కల్పించారని కొనియాడారు..

## సమసమాజ స్థాపనే ధ్యేయంగా..

తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షురాలు గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలలో ముఖ్యమైనది కుల మత నిర్మూలన, సమసమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు.. ఈ బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని ఆమె అన్నారు.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని రిజర్వేషన్ల వలన నేడు బడుగు బలహీన వర్గాల వారు కూడా రాజకీయ వ్యాపార ఆర్థిక రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. వెంకటాపురం గడ్డమీద ఎంతోమంది వివిధ వర్గాలలో నాయకులుగా ఎదిగారన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ఆయన అందించిన రాజ్యాంగంలోని అంశాలను అమలయేలా చూడాలని అన్నారు.. జిల్లా స్థాయిలో మల్కాజ్గిరి నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవడం ఎంతో హర్షనీయమన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వెనుకబడిన వారికి అందించే పథకాలపై ప్రజలలో ప్రాచుర్యం కల్పించి వారికి లబ్ధి చేకూరేలా సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ కళాకారులు ఆలపించిన అంబేద్కర్ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన వారికి దళిత రత్న అవార్డులు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిపి కోటిరెడ్డి, కార్పొరేటర్లు సవిత అనిల్, జితేందర్ నాథ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ఆర్డిఓ శ్యాం ప్రసాద్, డి ఎస్ డబ్ల్యు వినోద్, ఏఎస్డబ్ల్యు పాండు, ఎమ్మార్వో రాములు, కుల సంఘాల నేతలు, వెంకటేశ్వర్లు,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..








# నిజామాబాద్ కమీషనరేట్‌లో.. అంబేద్కర్ జయంతి వేడుకలు..

## కమీషనర్ పి.సాయి చైతన్య ఐపీఎస్ అంబేద్కర్‌కి నివాళులు అర్పించారు..




నిజామాబాద్ , పెన్ పవర్ ఏప్రిల్ 14:నిజామాబాద్ కమీషనరేట్ కార్యాలయంలో కమీషనర్ ఆఫ్ పోలీస్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ హాజరై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.. అనంతరం కమీషనర్ ఆఫ్ పోలీస్ సాయి చైతన్య మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సామాన్య

నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికి తన అపార మేధాశక్తులతో సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడని అన్నారు.. దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసి సమాజంలోని అంటరానితనం, అసమానతలు రూపుమాపుటకు ఎంతో తొడ్పడిన ఘనత డా. బి.ఆర్. అంబేద్కరు దక్కుతుందని కొనియాడారు.. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని, ప్రపంచ దేశాలలోనే కీర్తించబడే అతి పెద్ద భారత రాజ్యాంగాని రచించి ప్రజాస్వామ్య విలువలను పెంపొందించి, దళితులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి విస్తరంగా ప్రచారంచేసి వాటిని సద్వినియోగపరిచే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు.. డా. బి.ఆర్. అంబేద్కర్ అందించిన ఫలాలలో నేడు అనగారిన వర్గాలు రిజర్వేషన్ సౌకర్యాలు పొందుతు సమాజంలోని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందెందుకు కృషి చేశారని అన్నారు.. డా. బి.ఆర్. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే ప్రస్తుతం దేశంలోచట్టాలు సమర్ధవంతముగా అమలు అవుతున్నాయని, ప్రతిఒక్కరు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని, అగ్ర వర్ణల దాడులకు గురైన బాధితులకు సత్వరన్యాయం అందించుటకు "పోలీస్ శాఖ" నిరంతరం చిత్త శుద్దితో కృషి చేస్తుందని తెలియజేసారు.

ఈ సందర్భంగా అదనపు డీసీపీ ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్, నిజామాబాదు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెకర్ శ్రీశైలం, ఆఫీస్ సూపరిండెంటులు శంకర్, బషీర్, వనజ రాణి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శేఖర్ బాబు (ఏంటిఓ) శ్రీనివాస్ (అడ్మిన్), తిరుపతి (వెల్ఫేర్) , శ్రీ సతీష్ ( హెూమ్ గార్డ్స్ ) ఐ.టి కోర్ సిబ్బంది , సి.సి.ఆర్.బి సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లెంటు సెల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, హెూమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

# బౌరంపేట్‌లో డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..

## దుండిగల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో..





**దుండిగల్, పెన్ పవర్, ఏప్రిల్ 14:** డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ జయంతి. పురస్కరించుకొని బౌరంపేట్‌లో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.. దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయకోవిదు లు, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి.. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీకి బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి స్వాగతం తెలిపి అంబేద్కర్‌కు నివాళి అర్పించడం జరిగింది.. ఈ కార్యక్ర మంలో బీజేపీ సీనియర్ నాయకులు దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, ఆర్ నర్సిం హాచారి, కొమ్ము ప్రశాంత్, కుమార్, జీతారాం యువజన సంఘం నాయ కులు సీహెచ్ నరేష్, సురేష్, దప్పు జీతయ్య, దయానంద్, శ్రీకాంత్, సంజయ్, తదితరులు పాల్గొన్నారు..

# అంబేద్కర్ ముందు చూపు వల్లే తెలంగాణ ఏర్పాటు

- మొదటి పేజి తరువాయి

అంబేద్కర్ చదువుకున్నది చీకట్లో ఉన్నవారిని వెలుగులోకి తీసుకురావడం కోసమేనని కొనియాడారు. అమెరికాలో మహిళలకు చాలా ఏండ్లు ఓటు హక్కు లేదని.. కానీ మన దేశంలో స్త్రీ, పురుషులకు ఓటు హక్కును కల్పించిన మహానాయకుడు అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ ముందు చూపు వల్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని.. ఆయన రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 వలనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అంబేద్కర్ అందరివాడు కానీ తెలంగాణలో అందరికీ దగ్గరివాడన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బెస్ట్ అవేలబుల్ స్కూల్?లో 8వేల విద్యార్థుల నుంచి 25వేల విద్యార్థులకు పెంచారు. ఏడాదిన్నర నుండి బెస్ట్ అవేలబుల్ స్కూల్?లో చదివే విద్యార్థులకు రూపాయి కూడా నిధుల విడుదల చేయలేదు. 25 వేల మంది విద్యార్థులను ఆగం చేయవద్దని సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాస్తే ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదని మండిపడ్డారు. విదేశాలకు వెళ్లిన దళిత విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇవ్వకపోవడం వల్ల ఆందోళనలో ఉన్నారని.. వారు చదువు మానేసే ఆలోచనలో ఉన్నారన్నారు. విద్యార్థుల పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లకు బేస్మెంట్ నిర్మించే ముందే లక్ష రూపాయలు ఇవ్వాలని అడిగితే ప్రభుత్వం స్పందించడం లేదని.. ప్రభుత్వం డైరెక్షన్ లెస్?గా పని చేస్తుందని విమర్శించారు. జీఓ 29 ను రద్దు చేయాలని విద్యార్థులు ఆందోళన చేస్తే పోలీసులతో కొట్టిస్తున్నారని.. పిల్లల భవిష్యత్ కాపాడడం కోసం అందరూ కలిసి కొట్లాడుదామన్నారు.

## చట్టం తెచ్చిండు కానీ రూల్స్ తేలె..

## దొరకు పొద్దున ఏ ఆలోచన వస్తే అదే రూల్

- మొదటి పేజీ తరువాయి

అధ్యయనం చేసి..చట్టాన్ని రూపొందించాం. హరీశ్ రావులాంటి వాళ్లు ఇచ్చిన సలహాలు,సూచనలను కూడా భూభారతిలో చేర్చాం. 2020 చట్టం చేయకుముందు రైతులు సంతోషంగా ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న రైతుల కోసం కష్టపడ్డాం. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నాం. ఏప్రిల్ 17 నుంచి రెవెన్యూ అధికారులే మీ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు. మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా చేస్తాం. జూన్ 2 తర్వాత ప్రతి మండలానికి రెవెన్యూ అధికారులు మీ గ్రామాలకే వస్తారు. భూములున్న ఆసాములు,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ చట్టం రూపొందించే అవకాశం వచ్చినందుకు నా జన్మ ధన్యమైంది. అని పొంగులేటి అన్నారు.

## టీటీడీ గోశాల ఘటనపై ఈఓ శ్యామలరావు రియాక్షన్ ఇది..



హైదరాబాద్ పెన్ పవర్:టీటీడీ గోశాలలో గత 3 నెలల్లో 100కి పైగా ఆవులు చనిపోయాయంటూ వైసీపీ కీలక నేత, టీటీడీ మాజీ ఛైర్మెన్ భూమన కరుణాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. కూటమి ప్రభుత్వం గోశాల నిర్వహణను గాలికి వదిలేసిందంటూ ధ్వజమెత్తారు భూమన. అయితే.. భూమన వ్యాఖ్యలను అటు టీటీడీ, ఇటు కూటమి ప్రభుత్వం ఖండించాయి.. ఆయన వ్యాఖ్యలు అవాస్తవమని కొట్టిపారేశాయి కూటమివర్గాలు. ఈ క్రమంలో టీటీడీ ఈఓ శ్యామలరావు భూమన వ్యాఖ్యలపై స్పందించారు. గత ప్రభుత్వ హయాంలో ఆవులు తాగే నీళ్ళు నాచు పట్టినా కూడా పట్టించుకోలేదని.. పురుగులు పట్టి వినియోగించలేని నీళ్లు ఆవులకు పట్టించారని మండిపడ్డారు శ్యామలరావు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను కూడా అనుమతించలేదని.. హిందువుల మనోభావాలతో ముడిపడిన అంశంపై జాగ్రత్తగా ఉండాల్సిందిపోయి నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. గోశాల ఆవరణలో మెడిసిన్స్ చెల్లాచెదురుగా పడేశారని అన్నారు. గత ఐదేళ్ళలో భారీగా అక్రమాలు జరిగాయని.. చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారని.. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధుల దుర్వినియోగం చేశారని అన్నారు శ్యామలరావు.

2024 జూన్ లో ఈఓగా బాధ్యతలు చేపట్టే ముందు సీఎం చంద్రబాబును కలిశానని.. టీటీడీ వ్యవస్థలు పాడయ్యాయని.. వాటిని సరిచేయాలని చంద్రబాబు అన్నట్లు తెలిపారు. ఈ పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టామని.. హిందువుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచామని అన్నారు శ్యామలరావు.

## ఎప్పటికైనా బీజేపీ, RSS అంబేద్కర్‌కు శత్రువులే..

# ప్రధాని మోడీకి ఖర్గే కౌంటర్



హైదరాబాద్ పెన్ పవర్:కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలకు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. సోమవారం (ఏప్రిల్ 14) ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పటికైనా.. బీజేపీ దాని మాతృ సంస్థ ఆర్ఎస్ఎస్ డా. బీఆర్ అంబేద్కర్‌కు శత్రువులేనని అన్నారు. జీవించి ఉన్నప్పుడు కూడీ బీజేపీ ఆయనకు మద్దతు ఇవ్వకుండా.. కులం పేరుతో అవమానించిందని మండిపడ్డారు. అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించినప్పుడు.. ఆయన దళిత మహర్ సమాజానికి చెందినవాడని.. ఒక అంటరానివాడని బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతలు అవమానించారు. అంబేద్కర్ బౌద్ధమతం స్వీకరించి బుద్ధుడిని కూడా అంటరానివాడిగా మార్చారని బీజేపీ, ఆర్ఎస్ఎస్ వాళ్లు అన్నారని ఆరోపించారు. ఇక, అంబేద్కర్‌ను ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడించిందన్న మోడీ కామెంట్స్‌కు కూడా ఖర్గే ధీటుగా బదులిచ్చారు. బాబా సాహెబ్ రాజకీయ పార్టీ రిపబ్లికన్ పార్టీ. హిందూ మహాసభ ఆయనకు వ్యతిరేకంగా ఉంది. హిందూ మత సభ వ్యతిరేకత వల్ల ఆయన ఎన్నికల్లో ఓటమి పాలయ్యారని.. అంబేద్కర్ ఓటమికి కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మోడీ సర్కార్ కేవలం రాజకీయ లబ్ధి కోసమే అంబేద్కర్ పేరును వాడుకుంటుంది. కానీ ఆయన ఆశయాలు, ఆకాంక్షలను బీజేపీ ఎప్పటికీ నేరవేర్చదని అన్నారు. అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి.. ఏ వర్గం వారు ఎంత ఉన్నారో వాళ్లకు ఆ ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. కానీ కులగణనకు బీజేపీ సర్కార్ ఎందుకు వెనకడుగు వేస్తోందని ప్రశ్నించారు. అంతకుముందు హర్యానాలో ప్రధాని మోడీ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ దార్శనికతకు కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని విమర్శించారు. సామాజిక న్యాయం కోసం పాటుపడిన అంబేద్కర్ ఆదర్శాలను తుంగలో తొక్కి.. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, ఓబీసీలను అల్పవర్గ పౌరులుగా చూస్తోందని ఫైర్ అయ్యారు. అంబేద్కర్ పేదలు, వెనుకబడిన వర్గాలకు గౌరవం కావాలని కలలు కన్నాడు.. కానీ కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసి ఆయన దార్శనికతను అడ్డుకుందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఆయనను తీవ్రంగా అవమానించిందని.. చివరకు ఎన్నికల్లో ఓడిపోయేలా చేశారని ఆరోపించారు. అంబేద్కర్ వారసత్వాన్ని తుడిచిపెట్టడానికి కాంగ్రెస్ ప్రయత్నం చేసిందన్నారు. కాంగ్రెస్ రాజ్యాంగాన్ని అధికారం కోసం ఒక ఆయుధంగా మార్చుకుందని.. తన అధికారానికి ముప్పు ఉందని భావించినప్పుడల్లా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముస్లింలు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులతో సహా ఎవరికీ ప్రయోజనం చేకూర్చడానికి కాంగ్రెస్ ఎప్పుడూ రాజ్యాంగాన్ని ఉపయోగించలేదని ఆరోపించారు. ఈ క్రమంలోనే ప్రధాని మోడీ వ్యాఖ్యలకు పై విధంగా ఖర్గే రివర్స్ కౌంటర్ ఇచ్చారు.

# ధరణి తెలంగాణ రైతులకు ఒక పీడ కల



హైదరాబాద్ పెన్ పవర్: ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలులగా కనిపించారా అని ప్రశ్నించారు.


బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫలంగా తొలగించి.. ధరణి పోర్టల్ తీసుకొచ్చారని.. ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి పోర్టల్‌ను మాదాపూర్ శిల్పవేదికలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) రోజున భూభారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని.. నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం.. చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే పోర్టల్‌ను ప్రారంభించామన్నారు. పైలట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు. 69 లక్షల మందికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ రెండు కళ్లలాంటివన్నారు. మనుషులకు ఆధార్ మాదిరిగా భూములకు భూదార్ అని అన్నారు. భూమి హద్దులు నిర్ణయించేది రెవెన్యూ సిబ్బందేనని.. భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా రెవెన్యూ సిబ్బంది చూసుకోవాలని సూచించారు. రైతులు పిలిచి భోజనం పెట్టి మాట్లాడేలా రెవెన్యూ సిబ్బంది తీరు ఉండాలని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు ప్రతి మండలంలో పర్యటించాల్సిదేనన్నారు.

# కేంద్రమంత్రి అయ్యే చాన్స్ వచ్చినా.. కాంగ్రెస్‌లో చేరిన: ఎమ్మెల్యే వివేక్



**హైదరాబాద్ పెన్ పవర్:**కొందరు నేతలు పరోక్షంగా తనపై చేసిన వ్యాఖ్యలకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కౌంటర్ ఇచ్చారు. పార్టీలు మారడం కాదు ప్రజలకు ఎంత వరకు మంచి చేశాం అనేది ముఖ్యమన్నారు. కాక కుటుంబం అంటేనే సేవ చేసే కుటుంబమని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానిస్తేనే కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యానని చెప్పారు. బీజేపీలో కేంద్రమంత్రి అయ్యే చాన్స్ ఉన్నా..కాంగ్రెస్ లో చేరానని చెప్పారు వివేక్. జైపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. ఈ సందర్బంగా మాట్లాడిన వివేక్.. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఇప్పటి వరకు కాకా కుటుంబం నుంచే ఎంపీలుగా గెలిచి సత్తా చాటాం. దమ్ము ధైర్యం ఉంటే నాపై పోటీ చేయాలని అహంకారంతో బాల్క సుమన్ సవాల్ చేశాడు. సవాళ్లను స్వీకరించి 22 రోజులలోనే ప్రచారం చేసి సుమన్ చిత్తుగా ఓడించి సత్తా చూపాను. గడ్డం ఫ్యామిలీ నుంచి పోటీ చేస్తేనే ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి నన్ను కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. బీజేపీలో యూనియన్ మినిస్టర్ అయ్యే అవకాశం ఉన్న కూడా నేను కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యాను. 2019 లో నాకు ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వకుండా కేసీఆర్.. చివరి నిమిషం వరకు నమ్మించి గొంతు కోశాడు. కేసీఆర్ ను ఓడించడమే టార్గెట్ గా చేసుకుని గత ఎన్నికల్లో కొట్లాడి ఓడించి కాక కుటుంబం అంటే ఏంటో చూపెట్టిన. న్యాయం కోసం పని చేస్తా... చట్ట పరిధిలోనీ పనులకే నా మద్దతు, నా అండా ఉంటది. కొందరు పోలీసులను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు . అలాంటి రాజకీయాలు అంటే నాకు అసహ్యం . నియోజకవర్గంలో ఏ నాయకుడు ఏం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. నేను వచ్చాక చెన్నూరు నియోజకవర్గంలో ఇసుక,బియ్యం దందాలకు అడ్డుకట్ట వేశాను . చెన్నూరు నియోజవర్గ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న. నాయకులు మంచి పనులు చేస్తేనే ప్రజల్లో గుర్తింపు ఉంటుంది. ఆ గుర్తింపే ఎన్నికల్లో గెలుపుకు నాంది అవుతుంది అని వివేక్ అన్నారు.

# మీరు మధ్యతరగతి వారా..? ఎంత ఆదాయం వస్తే ఏ కేటగిరీనో తెలుసా..?




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంలో చాలా మంది మధ్యతరగతి కేటగిరీ ఆదాయ వర్గానికి చెందే ప్రజలు ఉన్నారు. అయితే పేరుకే మధ్యతరగతి అయినప్పటికీ.. ఎంత సంపాదిస్తే ఏ వర్గం కిందకు వస్తారనే విషయం చాలా మందికి తెలియదు. అంటే మధ్యతరగతిలో తక్కువ ఆదాయం నుంచి అధిక ఆదాయం వరకు సంపాదిస్తున్న ప్రజలు ఉన్నారు. వీటిలో మీరు ఏ స్థాయిలో ప్రస్తుతం ఆదాయాన్ని సంపాదిస్తున్నారనే విషయం తెలుసుకోవటంతో వాస్తవ ఆర్థిక స్థితిని సరిగ్గా అంచనా వేసేందుకు వీలు ఉంటుంది. వివరాల్లోకి వెళితే మధ్యతరగతి కేటగిరీలో నెలకు రూ.9లక్షల 23వేల 227 సంపాదిస్తున్న వ్యక్తులు కేవలం 1 శాతం మంది మాత్రమే ఉన్నారని వెల్లడైంది. ఇకపోతే నెలకు రూ.3లక్షల 99వేల 231 మాత్రమే సంపాదిస్తున్న వారి సంఖ్య మధ్యతరగతిలో 2 శాతం మాత్రమే. ఇక 5 శాతం మంది మాత్రమే నెలకు లక్ష 99వేల 122 సంపాదిస్తూ్తు వారు ఉన్నారు. ఇక అత్యధికంగా నెలకు రూ.88వేల 109 సంపాదిస్తున్న వారు అక్షరాలా 10 శాతం మంది మాత్రమే ఉన్నారు. ఇక నెలకు రూ.23వేల 986 మాత్రమే సంపాదిస్తున్న వారు 20 శాతం మంది మధ్యతరగతి ప్రజలు ఉండగా.. అత్యధికంగా 50 శాతం మంది నెలకు రూ.20వేల 052 సంపాదనను కలిగి ఉన్నారు. ఈ లెక్కన మీరు నెలకు కనీసం రూ.30వేల కంటే ఎక్కువ సంపాదిస్తున్నట్లయితే మధ్యతరగతి భారతీయుల మ్నెత్తంలో 70 శాతం మందికంటే ఎక్కువగా మీ సంపాదన ఉన్నట్లు చెప్పుకోవచ్చు. కేవలం 30 శాతం మంది మాత్రమే నెలకు రూ.30వేల కంటే ఎక్కువ ఆదాయం కలిగిన మధ్యతరగతి ప్రజలు ప్రస్తుతం ఇండియాలో ఉన్నారని వెల్లడైంది. ఇక మధ్యతరగతి కేటగిరీలో తక్కువ ఆదాయం సంపాదిస్తున్న వారి సంఖ్య భారీగా ఉంది. అవును నెలకు రూ.16వేల 059 సంపాదించేవారు టాప్ 60 శాతం మందిలో ఉండగా.. నెలకు రూ.14వేల 500 సంపాదిస్తున్న వారు టాప్ 70 శాతంలో ఉండటం గమనార్హం. ఇదే క్రమంలో టాప్ 80 శాతం మంది నెలకు రూ.11వేల 856 సంపాదిస్తుండగా.. ఆఖరున ఉన్న టాప్-90 శాతం మంది నెలకు అత్యల్పంగా రూ.4వేల 347 మాత్రమే సంపాదిస్తున్నారని వెల్లడైంది.

**మధ్యతరగతి పెంపకం ఇలా..**


అయితే మధ్యతరగతి కుటుంబాల్లో తల్లిదండ్రులు పిల్లలను ఆరోగ్యంగా పెంచరని శశాంక్ శర్మ అనే వ్యక్తి తన లింక్డిన్ ఖాతాలో పంచుకున్నారు. వారు తమ పిల్లలను మార్కులు, పెళ్లి, మ్యానర్స్, మెంటల్ వెల్నెస్ వంటి అంశాలపై ఫోకస్ చేస్తారన్నారు. నిద్ర, ఆరోగ్యం, ఒత్తిడిని మేనేజ్ చేయటం వంటి అంశాలపై పిల్లలకు పెంపకంలో నేర్పరని ఆయన అన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకపోవటంతో దశాబ్ధాల తర్వాత డిస్క్ సమస్యలు, డయాబెటిస్, అధిక బరువు, నిద్రలేనితనం వంటి అనేక సమస్యలకు ప్రజలు గురవుతున్నారని పేర్కొన్నారు. అనారోగ్యం వచ్చే వరకు శరీరాన్ని పట్టించుకోవటం మానేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మోదీ వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్ ఎంపీ



**హైదరాబాద్ పెన్ పవర్:**కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ 400 ఎకరాల భూముల విషయంలో అందరూ అవాస్తవాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఫేక్ వీడియోలను సృష్టించి అసత్య ప్రచారం చేశారని తెలిపారు. ఏఐ వీడియోలు సృష్టించిన వారిపై హైకోర్టులో కేసు వేయడంతో వాటిని తొలగించారని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ హర్యానా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తెలిసీ తెలియని సమాచారంతో ఆయన మాట్లాడటం సరికాదని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రధాని తన కార్యాలయం ద్వారా తెలుసుకున్న తర్వాత మాట్లాడాలని సూచించారు. సన్న బియ్యం, భూభారతి వంటి మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తాను బీసీ అని చెప్పుకునే మోదీ బీసీ కులగణనపై ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలకు తప్పిన పెను ముప్పు.. నడిరోడ్డులో 5 ఐఈడీ బాంబ్‌లు డిస్పోజ్




**హైదరాబాద్ పెన్ పవర్:**ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాలకు పెను ముప్పు తప్పింది. భద్రతా దళాలే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన ఐదు ఐఈడీ (ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్)లను పోలీసులు నిర్వీర్యం చేశారు. బీజాపూర్ జిల్లా మంకేలి గ్రామ సమీపంలోని మట్టి ట్రాక్‌పై ఈ ఐఈడీలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. కాగా, ఛత్తీస్‌గఢ్ సాయుధ దళం స్థానిక పోలీసుల సంయుక్త బృందం సోమవారం (ఏప్రిల్ 14) బీజాపూర్‌లో మందుపాతర్ల తొలగింపు ఆపరేషన్ చేపట్టింది. ఈ క్రమంలోనే మంకేలి గ్రామ సమీపంలోని మట్టిరోడ్డుపై పోలీసులు ఐఈడీలను గుర్తించారు. మొత్తం 5 ఐఈడీ బాంబ్?లను గుర్తించినట్లు తెలిపారు. ఒక్కొక్కటి 2 కిలోల బరువున్న మూడు ఐఈడీలను బీర్ బాటిళ్లలో పెట్టగా.. 3 కిలోల నుంచి 5 కిలోల బరువున్న మరో రెండు ఐఈడీలను స్టీల్ టిఫిన్ బాక్సులో పెట్టి రోడ్డు కింద అమర్చినట్లు అధికారులు వెల్లడించారు. ఓ సీనియర్ ఆఫీసర్ మాట్లాడుతూ.. "భూమి నుంచి 3 మీటర్ల నుంచి 5 మీటర్ల లోతులో వరుసగా అమర్చిన ఐదు ఐఈడీలను స్వాధీనం చేసుకున్నాం. ఈ ఐఈడీలలో కమాండ్ స్విచ్ మెకానిజం ఉపయోగించబడింది. భద్రతా దళాలే లక్ష్యంగా ఐఈడీలు అమర్చారు. ఐఈడీలను ముందుగానే గుర్తించి నిర్వీర్యంతో చేయడంతో ఒక పెద్ద విషాదం తప్పింది" అని పేర్కొన్నారు. కాగా, వరుస ఎన్ కౌంటర్?లలో తమ సభ్యులను హతం చేస్తోన్న భద్రతా దళాలే లక్ష్యంగా 2025 జనవరి 6న బీజాపూర్ జిల్లాలో నక్సలైట్లు శక్తివంతమైన ఐఈడీతో జవాన్ల వాహనాన్ని పేల్చివేశారు. ఈ పేలుడులో 8 మంది జవాన్లు, డ్రైవర్ మరణించారు.

## ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లేఆఫ్స్.. 25 శాతం ఉద్యోగులు ఇక ఇళ్లకే..!!




**హైదరాబాద్ పెన్ పవర్:**రోజురోజుకూ ప్రపంచ వ్యాప్తంగా లేఆఫ్స్ పెరిగిపోతున్నాయి. ఒకప్పుడు ఐటీ సేవల రంగంతో పాటు కేవలం కొన్ని కంపెనీల్లో కనిపించిన ఈ లేఆఫ్స్ ప్రస్తుతం ఫార్మా రంగాన్ని కూడా వెంటాడుతున్నాయి. హైదరాబాదు కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ ఫార్మా సంస్థ డాక్టర్ రెడ్డీస్ తన ఉద్యోగుల సంఖ్యలో 25 శాతాన్ని తగ్గించుకోవాలని నిర్ణయించింది. దీని ద్వారా ఉద్యోగుల వేతన ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవాలని కంపెనీ భావిస్తోందని వెల్లడైంది. ఈ క్రమంలో కంపెనీ సీనియర్ లెవెల్ ఉద్యోగులను స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని కోరినట్లు వెల్లడైంది. పైగా ఇందులో ఏటా కోటికిపైగా వేతనం అందుకుంటున్న ఉద్యోగులు కూడా ఉన్నట్లు వెల్లడైంది. ఆర్ అండ్ డి డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో 50-55 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన వ్యక్తులకు ఫార్మా దిగ్గజం ప్రస్తుతం వాలంటరీ రిటైర్మెంట్ తీసుకోవాలని ఆఫర్ చేస్తోంది. ఎక్కువ వేతనం కలిగిన ఉద్యోగులను వివిధ డిపార్ట్మెంట్లలో తొలగింపులకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ దాదాపు రూ.92వేల కోట్లుగా ఉంది. ఈనెల ప్రారంభంలో కంపెనీ ఆదాయపు పన్ను కమిషనల్, హైదరాబాద్ నుంచి రూ.2వేల 395 కోట్లకు సంబంధించి డిమాండ్ నోటీసులను అందుకున్నట్లు వెల్లడైంది. 2022లో కంపెనీ చేపట్టిన విలీన ప్రక్రియకి సంబంధించి ఎందుకు పన్ను వేయకూడదో చెప్పాలంటూ అధికారులు ఫార్మా కంపెనీకి నోటీసులు పంపారని వెల్లడైంది.


## ఆడుకుంటుండగా కారు డోర్ లాక్ .. ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం దామరిగిద్దలో విషాదం చోటుచేసుకుంది. కారులో ఊపిరాడక ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. అమ్మమ్మ ఇంటికి వెళ్లిన చిన్నారులిద్దరు తన్మయశ్రీ(5), అభినయ శ్రీ(4) కారు లోపల ఆడుకుంటుండగా డోర్ లాక్ పడింది. చిన్నారులు కనిపించడం లేదని వెతుకుతున్న తల్లిదండ్రులు వెళ్లి చూసే సరికి కారులో అపస్మారక స్థితిలో కనిపించారు. వెంటనే తల్లిదండ్రులు చిన్నారులిద్దరిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ చిన్నారులిద్దరు చనిపోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కారు డోర్ లాక్ కావడానికి గల కారణాలపై ఆరాదీస్తున్నారు.

# అమెరికాకు చైనా షాక్: కీలక లోహాల ఎగుమతి నిలిపివేత

- అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో కీలక లోహాల ఎగుమతి నిలిపివేసిన చైనా
- అరుదైన భూ లోహాలు, అయస్కాంతాలపై ఆంక్షలు
- రక్షణ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాలపై తీవ్ర ప్రభావం
- అమెరికా సుంకాల పెంపునకు ప్రతిగా చైనా చర్య
- ప్రపంచ సప్లై చైన్ కు అంతరాయం, ప్రత్యామ్నాయాలపై దృష్టి



**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికా, చైనాల మధ్య వాణిజ్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో, కీలకమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, సంబంధిత లోహాలు, అయస్కాంతాల ఎగుమతిపై చైనా కఠిన ఆంక్షలు విధించింది. ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్, సెమీకండక్టర్లు సహా అనేక కీలక రంగాలకు అత్యవసరమైన ఈ ముడిసరుకుల సరఫరాను నియంత్రించడం ద్వారా పాశ్చాత్య దేశాలను, ముఖ్యంగా అమెరికాను ఇరుకున పెట్టేందుకు బీజింగ్ ప్రయత్నిస్తోంది. ఎగుమతుల కోసం చైనా ప్రభుత్వం సరికొత్త నియంత్రణ వ్యవస్థను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధానాలు ఖరారయ్యే వరకు, కార్ల నుంచి క్షిపణుల వరకు అనేక ఉత్పత్తుల తయారీకి అత్యవసరమైన అయస్కాంతాల రవాణాను పలు ఓడరేవుల్లో చైనా నిలిపివేసినట్లు 'ది న్యూయార్క్ టైమ్స్' నివేదిక వెల్లడించింది.ద

ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి వస్తే, అమెరికా సైనిక కాంట్రాక్టర్లతో సహా కొన్ని నిర్దిష్ట కంపెనీలకు ఈ కీలక పదార్థాల సరఫరా శాశ్వతంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా ఉత్పత్తులపై సుంకాలు భారీగా పెంచిన నేపథ్యంలో ప్రతీకారంగా బీజింగ్ ఈ ఆంక్షలను విధించింది. ప్రపంచంలోని రేర్ ఎర్త్స్ ఉత్పత్తిలో దాదాపు 90 శాతం చైనాలోనే జరుగుతోంది. రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంధన, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలలో ఉపయోగించే సమేరియం, గాడోలినియం, డిస్ప్రోసియం వంటి ఏడు కీలకమైన మీడియం, హెవీ రేర్ ఎర్త్స్ (%ఎ=జుజు%) లను ఎగుమతి నియంత్రణ జాబితాలో చేర్చారు. అమెరికాలో ఒకే ఒక్క రేర్ ఎర్త్స్ గని ఉండటంతో, సరఫరా కోసం ఆ దేశం చైనాపైనే అధికంగా ఆధారపడుతోంది. టెస్లా, ఆపిల్ వంటి దిగ్గజ కంపెనీలు చైనా రేర్ ఎర్త్స్‌పై ఆధారపడుతున్నాయి. ఎలక్ట్రిక్ కార్లు, డ్రోన్లు, రోబోట్లు, క్షిపణులు, స్మార్ట్‌ఫోన్లు, కృత్రిమ మేధ సర్వర్ల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి గుండెకాయ వంటి కీలక భాగాల తయారీలో ఈ రేర్ ఎర్త్ లోహాలు అత్యంత ఆవశ్యకం. చైనా తాజా చర్య ప్రపంచ సప్లై చైన్ పై తీవ్ర ప్రభావాన్ని చూపే అవకాశం ఉందని, వాణిజ్య ఉద్రిక్తతలను మరింత పెంచుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ప్రేమ బంధానికీ ఇన్సూరెన్స్.. పెళ్లి దాకా తీసుకెళితే లక్షల్లో తిరిగి పొందొచ్చు



**హైదరాబాద్ పెన్ పవర్:**జీవిత బీమా, ఆరోగ్య బీమాల సంగతి సరే మరి ప్రేమ బంధానికి బీమా ఉండొద్దా అనుకున్నాడో యువకుడు.. అనుకున్నదే తడవు దానిని వ్యాపార అవకాశంగా మార్చేసుకున్నాడు. ప్రేమికులు తమ ప్రేమకు బీమా చేయించుకోవచ్చని ప్రకటించాడు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా రిలేషన్ షిప్ ఇన్సూరెన్స్ పాలసీని తీసుకొచ్చాడు. ఈ పాలసీ తీసుకున్న ప్రేమికులు ఐదేళ్ల పాటు క్రమం తప్పకుండా ప్రీమియం చెల్లించాలి. ఆ తర్వాత ఎప్పుడు వివాహం చేసుకున్నా పెద్ద మొత్తంలో తిరిగి చెల్లిస్తానని వివరించాడు. ఐదేళ్లపాటు మీరు చెల్లించిన ప్రీమియం మొత్తానికి పది రెట్లు అధికంగా.. అంటే లక్షల్లో తిరిగి అందుకోవచ్చని చెబుతున్నాడు.అయితే, ప్రేమ బంధాన్ని పెళ్లి వరకూ తీసుకెళ్లిన జంటలకే ఈ బీమా మొత్తం అందుకునే అవకాశం ఉంటుందని, మధ్యలో విడిపోయిన జంటలకు రూపాయి కూడా తిరిగి ఇవ్వనని తేల్చిచెప్పాడు. ప్రస్తుతం ప్రేమించుకుంటున్న జంటల్లో పెళ్లిపీటలు ఎక్కేవాళ్లు అతి తక్కువ మందే. కారణాలు ఏవైనా చాలామంది ప్రేమికులు ఒకటి రెండేళ్లకు మించి తమ బంధాన్ని నిలుపుకోవడంలేదు. కొద్దిమంది ఏళ్ల తరబడి ప్రేమించుకున్నా కూడా వారి ప్రేమ పెళ్లిపీటల దాకా వెళ్లడంలేదు. ఈ పరిస్థితిని మార్చడమే తన లక్ష్యమని, అందుకే 'జికీ లవ్' పేరుతో ఇన్సూరెన్స్ పాలసీని తీసుకొచ్చానని చెబుతున్నాడు.

# శుభవార్త.. తగ్గిన బంగారం-వెండి రేట్లు.. హైదరాబాదులో తులం ఎంతంటే..?

**హైదరాబాద్ పెన్ పవర్:** గడచిన వారంలో బంగారం ధరల నిరంతరం పెరుగుదల వినియోగదారులను ఆందోళనకు గురిచేసింది. అయితే ఈ వారం ట్రంప్ తన టారిఫ్స్ విధానంలో మార్పులను ప్రకటించటంతో పాటు ఇప్పటికే చాలా దేశాలపై టారిఫ్స్ 90 రోజుల పాటు తగ్గిస్తున్నట్లు ప్రకటించటం ప్రపంచ బులియన్ మార్కెట్లపై ఒత్తిడిని కొంత మేర తగ్గించింది. అయితే పెళ్లిళ్లకు ముహూర్తాలు ఉన్నందున చాలా మంది ఇప్పటికే తమ పసిడి షాపింగ్ చేసేందుకు వేచి చూస్తున్నారు. అయితే రెండు తెలుగు రాష్ట్రాల్లో నేడు తగ్గిన రిటైల్ ధరలను పరిశీలించాకే షాపింగ్ చేయటం ఉత్తమం. 22 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.వెయ్యి 500 తగ్గుదలను చూసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో నేడు తగ్గిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను గమనిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.8వేల 755, ముంబైలో రూ.8వేల 755, ఢిల్లీలో రూ.8వేల 755, బెంగళూరులో రూ.8వేల 755, కలకత్తాలో రూ.8వేల 755, కేరళలో రూ.8వేల 755, వడోదరలో రూ.8వేల 760, జైపూరులో రూ.8వేల 770, లక్నోలో రూ.8వేల 770, మంగళూరులో రూ.8వేల 755, నాశిక్ లో రూ.8వేల 758, మైసూరులో రూ.8వేల 755, అయోధ్యలో రూ.8వేల 770, బళ్లారిలో



రూ.8వేల 755, గురుగ్రాములో రూ.8వేల 770, నోయిడాలో రూ.8వేల 770 వద్ద రిటైల్ విక్రయాలు కొనసాగుతున్నాయి.

%ూాశ్రీంశ =ముం% : యూఎస్ చైనా టారిఫ్ వార్ ఎఫెక్ట్ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి ధర నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.వెయ్యి 600 తగ్గింపును నమోదు చేసింది. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో నేడు తగ్గిన రిటైల్ గోల్డ్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. గ్రాముకు చెన్నైలో రూ.9వేల 551, ముంబైలో రూ.9వేల 551, ఢిల్లీలో రూ.9వేల 566, బెంగళూరులో రూ.9వేల 551, కలకత్తాలో రూ.9వేల 551, కేరళలో రూ.9వేల 551, వడోదరలో రూ.9వేల 556, జైపూరులో రూ.9వేల 566, లక్నోలో రూ.9వేల 566, మంగళూరులో రూ.9వేల 551, నాశిక్ లో రూ.9వేల 554, మైసూరులో రూ.9వేల 551, అయోధ్యలో రూ.9వేల 566, బళ్లారిలో రూ.9వేల 551, గురుగ్రాములో రూ.9వేల 566, నోయిడాలో రూ.9వేల 566గా ఉన్నాయి. ఇదే క్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, విజయవాడ, నెల్లూరు, తిరుపతి, కాకినాడల్లో నేడు 22 క్యారెట్ల గ్రాము బంగారం ధర తులం(10 గ్రాములకు) రూ.87వేల 550 వద్ద కొనసాగుతుండగా.. 24 క్యారెట్ల గోల్డ్ రిటైల్ విక్రయ ధర తులం(10 గ్రాములకు) రూ.95వేల510గా విక్రయాలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో వెండి ధర కేజీకి రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.100 తగ్గి రూ.లక్ష 9వేల 900 వద్ద కొనసాగుతోంది.

# పక్కనే కృష్ణమ్మ ఉన్నప్పటికీ తెలంగాణకు ఫలితం లేకుండా పోయింది: కేటీఆర్

సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయన్న కేటీఆర్

తాగునీరు లేక గొంతులు తడారిపోతున్నాయని వ్యాఖ్య

ఇది కాంగ్రెస్ పెట్టిన శఠగోపం అని విమర్శ



**హైదరాబాద్ పెన్ పవర్:**మనకు పక్కనే కృష్ణా నది ఉన్నప్పటికీ తెలంగాణకు ఫలితం లేకుండా పోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సాగునీరు లేక పొలాలు ఎండిపోతున్నాయని, తాగునీరు లేక గొంతులు తడారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పనులను పక్కన పెట్టిందని ఆరోపించారు.ఇది కాలం పెట్టిన శాపం కాదని, తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన శఠగోపం అని మండిపడ్డారు. జాగో తెలంగాణ జాగో అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే కరవు అని, కరవు అంటే కాంగ్రెస్ అని విమర్శించారు. బీఆర్ఎస్‌పై కోపంతో కాళేశ్వరం పునరుద్ధరణ పనులను నిర్లక్ష్యం చేశారని ఆయన ధ్వజమెత్తారు.

# తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. అదే సమయంలో, రానున్న మూడు రోజుల పాటు పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వెల్లడించింది. రెండు నుంచి మూడు డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో అభివృద్ధికి బాట వేసుకుందాం

**హైదరాబాద్ పెన్ పవర్:**అంబేద్కర్ స్ఫూర్తితో అభివృద్ధికి బాట వేసుకునే బాధ్యత మనందరిపై ఉందని అలాగే పార్లమెంటులో కాక మనవడిగా ఎందరో ఆదరిస్తున్నారని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు ఎంపీ వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ఎన్నో కుట్రలు ప్రస్తుత ప్రభుత్వం చేస్తోందని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాల కొరకు కాకా వెంకటస్వామి గతంలో ఎన్నో మార్లు పోరాటం చేయడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితోనే నేడు ప్రతి ఒక్కరు విద్యావంతులుగా ఎదుగుతున్నారని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరం హక్కుల కోసం పోరాటం చేస్తామని ఏదో ఒక కుట్ర చేసి రాజ్యాంగాన్ని మార్చేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసిన ఘనత బిజెపి ప్రభుత్వాన్ని అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను బిజెపి నేత కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్లో హేళన చేశారని తెలిపారు. 14, 15 నాటికల ప్రకారంగా సమాన హక్కులు బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించారని పేర్కొన్నారు. మహిళల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. గతంలో విశాఖ ట్రస్టు ద్వారా అన్ని గ్రామాల్లో చేతిపంపులు మరియు పాఠశాలల్లో బెంచీలు అందజేయడం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ భవనానికి తన వంతుగా సహాయం చేస్తానని కాక వారసునిగా మాట ఇస్తున్నానని మాట తప్పేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు ,మాజీ ఎంపీపీ కోలేటి మారుతి, మచ్చ గిరి రాము, అంబేద్కర్ సంఘ నాయకులు కుక్క రవి, గుర్రం లక్ష్మీ మల్లు, నక్క శంకర్, కుక్క చంద్రమౌళి, అంబటి కనకయ్య, దాసరి రామస్వామి, లల్లు, భూపల్లి మల్లేష్, దాసరి రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్నాము

**జయశంకర్ భూపాలపల్లి: పెన్ పవర్:**ప్రజలకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.ఆదివారం కాటారం మండల పరిధిలోని ధన్వాడ సబ్ స్టేషన్ లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన అదనపు 33/11కెవి ఉప విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కాటారంలోని శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాటారం గ్రామ పంచాయతి కార్యాలయంలో 50 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనం, కాటారం మండలానికి సంబంధించిన కోటి రూపాయలతో నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణం (వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోచ్, బ్యాడ్మింటన్ కోర్టు,ఓపెన్ జిమ్, క్రికెట్ నెట్) శంకుస్థాపన, 14 లక్షలతో కాటారంలో చిల్డ్రన్స్ పార్క్, 2 కోట్లతో పిడబ్ల్యు రోడ్డు దామరకుంట నుండి మానేరు వరకు బీటీ రోడ్ వరకు, 3 కోట్లతో ఒడిపిలవంచ నుండి గూడూరు జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు, 3 కోట్ల,95 లక్షలతో పిడబ్ల్యు రోడ్డు నుండి ధన్వాడ బూడిద పల్లి వరకు బీటీ రోడ్డు, 2 కోట్లతో గుండ్రాతిపల్లి నుండి ఊట్లపల్లి పోచమ్మ దేవాలయం వరకు బీటీ రోడ్డు, కోటి 90 లక్షల రూపాయలతో కాటారం మండలంలోని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్డు మరియు సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు మరియు 2005 మహిళా సంఘాలకు3,12,64,235 రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శంకుస్థాపనలు, పంపిణీ చేశారు. అంతకుముందుకాటారం, మహాముత్తారం, మలహర్ రావు, మహాదేవ్ పూర్ మండలాలకు వైకుంఠ



రథాలకు అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి ప్రారంభోత్సవం చేసి నాలుగు మండలాలకు అందచేశారు. కోటక్ మహీంద్రా బ్యాంక్ సిఎస్ ఆర్ నిదులు 20 లక్షలతో అందించిన అంబులెన్స్ పలిమెల మండలానికి మంత్రి మీదుగా ప్రారంభోత్సవం చేసి అందచేశారు.మాజీ సభాపతి శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని బిఎల్ఎం గార్డెన్స్ లో మంత్రి కంటి అద్దాలను పేషెంట్లకు అందచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాటారం, మహాదేవపూర్, మహ ముత్తారం, మలహర్ రావు, పలిమెల మండల కు సంబంధించి 243 మంది లబ్ధిదారులకు కోటి 90 లక్షల విలువ వేసి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ధన్వాడ పాఠశాలలో 100 డేస్క్ బెంచ్ లను కాటారం మండలానికి సంబంధించిన 8 పాఠశాలలకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రజలు చాలా సార్లు తన దృష్టికి తెచ్చారని అవన్నీ నేడు నెరవేర్చే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. పిల్లలను బాగా చదివించాలని ఆ క్రమంలో అన్ని హంగులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నామని దరఖాస్తు చేసుకోవాలని పథకం వివరాలను వివరించారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని, మిగిలిన వాటా బ్యాంకు లేదా లబ్ధిదారులు చెల్లించాలని సూచించారు. పథకాన్ని నిష్పక్షపాతంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలని సూచించారు. మీరు మరో 10 మందికి ఉపాధి కల్పించాలని తెలిపారు. మే 15 నుండి 26వ తేది వరకు జరుగనున్న సరస్వతి పుష్కర పనులను 35 కోట్ల
తో చేపట్టినట్లు తెలిపారు. టెంట్ సిటి ఏర్పాటు ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు. తన తండ్రి

శ్రీపాదరావు రావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ఈ క్రమంలో మరింత.ఎం ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కాటారం మండలం, కొత్తపల్లి తండా గ్రామ నివాసి అయిన వాంకుడోతు సమ్మక్క ఇంట్లో సన్నబియ్యంతో చేసిన బోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రేషన్ కార్డులున్న నిరుపేదల కుటుంబాలు సన్నబియ్యం ఆహారాన్ని భుజించాలనే సంకల్పంతో ఉగాది పండుగ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సన్నబియ్యం పంపిణిని ప్రారంభించారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వాంకు డోతు సమ్మక్క కుటుంబ సభ్యులతో ముకాముఖీ.మాట్లాడారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయి, దొడ్డు బియ్యానికి సన్నబియ్యానికి తేడా ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధన దిశగా మనమంతా కృషి చేయాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు తెలిపారు. సోమవారం రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతినీ పురస్కరించుకొని బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్ర మంలో జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ ప్రపంచంలోని 102 దేశాల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, ఇంత గొప్పగా జయంతి వేడుకలు జరుపుకుంటున్న మహనీయుడు అంబేద్కర్ మాత్రమేనని, ప్రతి ఊరు ప్రతి వాడలో , పల్లె పట్టణం అనే తేడా లేకుండా గొప్పగా జయంతి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.

1950 జనవరి 26న రాజ్యాంగ ఆమోదం పొంది గణతంత్ర దేశంగా ఆవిర్భవించిందని, ఎస్సీ ఎస్టీ బీసీలకు, మహిళలకు, కులాలకు మతాలకు అతీతంగా ఓటు హక్కు అంబేద్కర్ కల్పించారని తెలిపారు. అంబేద్కర్ దూర దృష్టితో అనేక సమస్యలను పరిష్కారం చూపుతూ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని
దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నామని అన్నారు. పార్లమెంటులో కూడా అంబేద్కర్ ను పాలక పక్షాలు అవమానించేలా వ్యాఖ్యలు చేయడం విచారకరమని అన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త , విద్యావేత్తగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి అనేక అవమానాలు ఎదుర్కొన్నార ని, సమాజంలో ఉన్న కుల వివక్ష, హెచ్చుతగ్గులు తొలగించాలనే ఆశయంతొ ఆయన పోరాడారని అన్నారు.

అంబేద్కర్ చిన్నతనం నుంచి విద్య ప్రాముఖ్యతను గుర్తించి గొప్ప చదువులు చదివారని, విదేశాల్లో అంబేద్కర్ మేధస్సుకు చాలా గొప్ప పదవులు, అవకాశాలు వచ్చినప్పటికీ భారత దేశంలో ఉన్న వెనుకబాటుతనం, అంటరానితనం తొలగించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ తన జ్ఞానాన్ని దేశ అభివృద్ధి కోసం, బడుగు బలహీన వర్గాల జీవితంలో మార్పు తీసుకొని రావడానికి ఉపయోగించారని ఎమ్మెల్యే తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగానే తాము నేడు పదవులు అనుభవిస్తున్నా మని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. భారత దేశంలో నూతన రాష్ట్రాల ఏర్పాటుకు అనుకూలంగా రాజ్యాంగం రచించారని, అసెంబ్లీ తీర్మానం వ్యతిరేకంగా రాష్ట్ర ఏర్పాటు హక్కు కేంద్రం చేతిలో పెట్టారు కాబట్టి మన రాష్ట్రం వచ్చిందని అన్నారు. పెద్దపల్లిలోని బస్టాండ్ చౌరస్తాను అంబేద్కర్ కూడలిగా నామకరణం చేయాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. దసరా నాటికి పెద్దపల్లి బస్సు డిపో పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

అంతకుముందు సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, అధికారులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ స్వరూప, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి వినోద్ కుమార్, జిల్లా అధికారులు, టి.ఎన్.జి.ఓ. జిల్లా అధ్యక్షుడు బొంకూరీ శంకర్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు, వివిధ దళిత సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఉప కులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్ విడుదల



**హైదరాబాద్ పెన్ పవర్:**సామాజిక న్యాయం కోసం అందరికీ సమాన అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో, డా. బీఆర్ అంబేద్కర్ జయంతి నాడు ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్ను విడుదల చేసింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి మంత్రివర్గ ఉపసంఘం జీవో తొలి కాపీని అందజేసింది.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, , పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, పోరిక బలరాం నాయక్ , ఉన్నతాధికారులు పాల్గొన్నారు.